# ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25కు లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) : గత 25 ఏళ్లుగా విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ రంగాలలో విశేషమైన కృషి చేసి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్న ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ


వివరాలు 4లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 9 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేందుకు

# గోదావరి నీటి సరఫరా



- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు గోదావరి నుండి 20 టీఎంసీల గోదావరి జలాలను
- హైదరాబాద్ కు తరలింపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 7360 కోట్ల నిధులతో గోదావరి జలాల తరలింపుకు గండిపేటలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రకాష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి

వివరాలు 9లో..

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం ఉస్మా న్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, 3 శంకుస్థాపన కు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ చీప్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమని అన్నారు. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు.1965 లో మంజీరా నది నుంచి, 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని, నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవని అన్నారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందని ముఖ్యమంత్రి తెలిపారు .కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా వాసులు ఫ్లోరైడ్, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషతుల్యమైన మూసీని

## విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దడం కోసం ..

# అధ్యయనం జరుగుతుంది

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



12లో..

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

- ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన బడంగ్పేట్ మున్సిపల్ అధికారులు
- కలుషితమైన నీటిని వాడుతున్న విద్యార్థులు
- ఇంత జరుగుతున్న అధికారుల విద్యాశాఖ నిర్లక్ష్యం
- బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి
- రాష్ట్ర నాయకులు నడకుడి యాదగిరి



8లో..

# కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనానికి బండి రమేష్ కృషి

- ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధత వహించింది
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా, విజయవంతంగా జరిగాయి. ఈ విజయవంతానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ చేసిన కృషి విశేషమని యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పండుగకు కొత్త శోభ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమగ్ర ఏర్పాట్లు జరగగా, భద్రతా బందోబస్తును పటిష్టంగా అమలు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయడం గమనార్హమని శివ చౌదరి అన్నారు. ఇక బోనాల పండుగతో పాటు వినాయక నిమజ్జన ఏర్పాట్లను కూడా బండి రమేష్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఆయన వివరించారు. ప్రజలతో మమేకమై పండుగ వాతావరణం ఐక్యతతో, ఆనందభరితంగా కొనసాగేలాగా కృషి చేశారని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకుంటామని, గణేశుని తొమ్మిది రోజులపాటు నిష్ఠతో పూజించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని శివ చౌదరి తెలిపారు. ఈ విధంగా ఆధ్యాత్మికతతో కూడిన పూజల ద్వారా ఉత్సవాల వైభవం మరింత పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ సరఫరా, పటిష్ట భద్రతా ఏర్పాట్లు, బండి రమేష్ పర్యవేక్షణతో కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనం ఘనంగా, విజయవంతంగా పూర్తయిందని శివ చౌదరి స్పష్టం చేశారు.

## నూతన నిర్మాణం నుంచి వ్యర్థాలు పడుతున్నాయి

-జిహెచ్ఎంసి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు బాధితుడు గంగారాం ఫిర్యాదు



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** డిప్యూటీ కమిషనర్ పేరు చెప్పి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు గంగారాం జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు బాధితుడు గంగారాం ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్మిషన్ లేకుండా ఏడు అంతస్తుల భవన నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కదారి గంగారం ఆరోపించారు. మాదాపూర్ గుట్టల బేగంపేట జిహెచ్ఎంసి సర్కిల్–20 కొండాపూర్ లో 300 గజాల స్థలంలో ఏడంతస్తుల భవనాన్ని తమ ఇంటి పక్కన నిర్మిస్తున్నారని, అతని ద్వారా తమకు ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు. ఆ నిర్మాణం నుంచి తమ ఇంటి లోపలికి సిమెంట్ అలాగే ఇటుకలు కూడా పడుతున్నాయని, ఈ విషయాన్ని తాము ఎన్నిసార్లు చెప్పినా మాకు సర్కిల్–20 డిప్యూటీ కమిషనర్ తెలుసునని దబాయిస్తూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ కమిషనర్ పేరు చెప్పి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై వెంటనే చర్యలు తెసుకోవాలని, పనులు ఆపివేయించి తమకు ఇబ్బంది కలుగకుండా చూడాలని గంగారాం విజ్ఞప్తి చేసారు.

# హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయం

- బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి బీజేపీ నాయకులు కాలనీ వాసులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయంగా మారాయి అన్ని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఎక్కడ వేసిన గొంగడిల సమస్యలు అలాగే ఉన్నాయి అన్ని అన్నారు. ముఖ్యంగా శానిటేషన్ సమస్యలు చాలా అధ్వాన్నంగా ఉంది అన్ని అన్నారు. అలాగే హఫీజ్ పేట్ లోని స్మశానవాటిక స్థాపన జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం ఇప్పటి వరకు కూడా కొంత పనులు కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గు చేటు అన్ని అన్నారు. అలాగే ముఖ్యంగా డివిజన్ పరిధిలో వర్షాలు కురిసే ఇప్పటికి కొన్ని ప్రాంతాలు నీటిమయం అవుతున్నారు. ఆ ప్రాంతాల్లోఅధికారులు,నాయకులు సమస్యలు ఉన్నప్పుడు చూసి పోవడమే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలను పరిష్కరించలేకపోవడం ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. అలాగే మదీనాగూడ గ్రామంలో తెలంగాణలోని అతి పెద్ద పండుగ బతుకమ్మ ఈ పండుగలో ప్రతి సంవత్సరం మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య బతుకమ్మ నిమజ్జనం, మదీనాగూడ పరిధిలో అనేక చెరువులు ఉన్న ఎక్కడ కూడా నిమజ్జనం కొలను లేదు. అధికారులు ఈ సమస్యపై స్పందించి బతుకమ్మ వేయటానికి ఈర్ల చెరువులో కొలను నిర్మించాలని అన్నారు. ఈ యొక్క పై సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,సురేష్ కురుమ,శివ ముదిరాజ్, దేవేందర్ దాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వల్ల గుంతలు పడ్డ రోడ్లను, పాడైన రోడ్లను బాగు చేయండి

-ప్రజావాణిలో సిపిఐ నాయకుల డిమాండ్.



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మేడ్చల్ జిల్లా పార్టీ పిలుపుమేరకు నేడు గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యద ర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఏసురత్నం లు పాల్గొని కమిషనర్ మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కురిసిన వర్షం వల్ల సర్కిల్లో ఉన్న రోడ్లు పాడైపోయాయని అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయని వాటి వల్ల వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారని కావున సిపిఐ నాయక త్వం ఇచ్చినటువంటి వినతి పత్రంలో రోడ్ల సమస్యలు ఉన్న దగ్గర వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా డంపింగ్ యార్డ్ దగ్గర చెత్తను బయట విసర వేయడం వల్ల జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల ప్రజలు వాసన వల్ల రోగాల గురవుతున్నారని,, జగద్గిరిగుట్టలో రోడ్డు వెడల్పు చేసి లాభం లేకుండా పోయిందని అది పార్కింగ్ కోసం ఉపయోగపడుతుందని, రావి నారాయణరెడ్డి నగర్, ద్వారకా నగర్ లో నాలాను నిర్మించి నాలా చుట్టుపక్కల ఉన్న గుంతలను పూడ్చడం మర్చిపోవడం వల్ల ప్రజలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, అక్రమంగా జి ప్లస్ 5,6,7 అంతస్తులను కడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారు తప్పించి వాటిపైన ఎలాంటి చర్యలు తీసు కోవట్లేదని దీనివల్ల డ్రైనేజ్ సమస్య ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వెంటనే అటు వంటి బిల్డింగ్లను సీజ్ చేయాలని దాని కోసం మున్సిపల్ అధికారులు ఒక స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరడం జరిగింది.ఒకవేళ ఈ సమస్యల పైన మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కరించకపోతే వచ్చే వారం సిపిఐ ఆధ్వర్యంలో నిరాహా ర దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు సదానంద్, సాయిలు, వీరస్వామి, సహదేవరెడ్డి, కే వెంకటేష్, మండల నాయకులు దుర్గయ్య, యాదయ్య, ఇమామ్,ప్రభాకర్, శ్రీనివాస్ చారి,జంబు, ఆశప్ప, రాజకుమార్,యాదగిరి పూర్ణచందర్ లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

-చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని అదే కామారెడ్డి వేదికగా సెప్టెంబర్ 15న విజయోత్సవ నిర్వహిస్తున్నాం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి ) :** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణ పై చర్చించారు ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ, ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు కవచంగా 'గో స్లో' జీడిమెట్లలో సామాజిక కార్యకర్త వినూత్న చొరవ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8 : (ప్రజా జ్యోతి)** జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ రోడ్డు ప్రమాదం ప్రజలను కలచివేసిన విషయం తెలిసిందే. వాహనదారుడు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని మృత్యువాత పడ్డ ఘటన మరవక ముందే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు స్థానిక సామాజిక సేవకుడు మహమ్మద్ కరీం ముందుకొచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో ఆయన స్వంత ఖర్చుతో రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాలక ు ("గో స్లో ") గో స్లో స్టిక్కర్లు అమర్చడం ప్రారంభించారు. వాహనదాం్ులు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలనే అవగాహన కల్పించ డమే తన ముఖ్య ఉద్దేశమని కరీం తెలిపారు."ప్రాణం అమూల్యం అయినదని%ా% చిన్న జాగ్రత్తతో పెద్ద ప్రమాదాలు నివారించవచ్చు అని అన్నారు. ఈ ప్రయత్నం ద్వారా రోడ్లపై జాగ్రత్తగా ప్రయాణించే అలవాటు పెరుగుతుందని నమ్ముతున్నాను అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాను" అని ఆయన పేర్కొన్నారు. స్థానికులు ఆయన ఈ చొరవను అభినందిస్తూ, "ప్రభుత్వ విభాగాలు, ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలకు చేయూతనివ్వాలి" అని కోరుతున్నారు. చిన్న ప్రయత్నమే అయినా సమాజంలో అవగాహన పెంచి ప్రాణాలను కాపాడగల సామర్థ్యం ఉందని, మహమ్మద్ కరీం ఆదర్శంగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు."గో స్లో %-% సేవ్ లైఫ్" అనే నినాదంతో కరీం ప్రారంభించిన ఈ కార్యక్రమం సమాజంలో కొత్త చైతన్యాన్ని నింపుతోంది.




## పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను
# వెంటనే మంజూరు చేయాలి

**- బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్**



**బాలానగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏఎస్ఓ అధికారిని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మట్టే ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా లోని అర్హులైన నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులను సకాలంలో ఇవ్వాలని, అలాగే గ్రామ పంచాయతీరాజ్ ఎలక్షన్ కోడ్ వస్తున్న సందర్భంగా పెండింగ్ లో ఉన్నటువంటి రేషన్ కార్డులు నిరుపేదలైన ప్రజలకు మంజూరు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో ఒక రేషన్ కార్డు ఇవ్వకపోవడం సిగ్గుచేటనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు పొందిన నిరుపేదలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు అభివృద్ధి, న్యాయం జరుగుతుందని మరొకసారి నిరూపించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. హామీ ఇచ్చిన పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుపోతుంటే ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బురద చల్లుతున్నారు. రాబోయే గ్రామపంచాయతీ, కార్పొరేటర్ ఎలక్షన్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కే పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీలు మహేందర్, హేమంత్, ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు శివ, సోషల్ మీడియా కన్వీనర్ గజానంద్ శేఖర్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ హర్షద్ సోను, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీస్ పెట్ రేగులకుంట చెరువును కాపాడండి

## జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫీస్పేట్ డివిజన్ పరిధిలో సర్వే నంబర్ 151, రేగులకుంట, ఆఫీస్ పెట్ గ్రామానికి చెందిన చెరువులో అనుమతి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని చెరువును పూర్తిస్థాయిలో పునరద్ధరించి బాధ్యులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం జోనల్ కమిషనర్ కు, డిప్యూటీ కమిషనర్ కు అందజేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి.శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం నుండి విచ్చలవిడిగా పార్కులు చెరువులలో అవినీతికి పాల్పడి అనుమతులు ఇవ్వడం ఇక్కడి అధికారులకు పరిపాటు అయ్యింది అని అన్నారు. వీటిని నియంత్రించడంలో ఉన్నత స్థాయి అధికారులు విఫలం చెందడం శోచనీయ ్ంగా మారింది. ఆఫీస్ పెట్ గ్రామానికి చెందిన రేగులకుంట చాలా సుందరమైన స్వచ్ఛమైన నీటి తటాకం ఇట్టి చెరువులో అభివృద్ధి పేరు మీద చెరువు విస్తీర్ణాన్ని కుదించడం కుట్రతో కూడుకున్నది. సర్వేనెంబర్ 151 కి సంబంధించిన చెరువు భూమిలో అక్రమ అవినీతి డాక్యుమెంట్స్ జోనల్ కార్యాలయం అనుమతించడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన అన్నారు.మీ కార్యాలయం ఇచ్చిన అనుమతి చెరువులో ఉందని చెప్పి ఆర్డిఓ కార్యాలయం ఆధారాన్ని అధికారులకు జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి సమర్పించారు (ఆర్డిఓ రాజేంద్రనగర్ ఇన్ ఫైల్ నెంబర్ %ఱ%/1682/2020) పై అనుమతులను వెంటనే రద్దు చేసి అక్రమ నిర్మాణాలను తొలగించి రేగులకుంట చెరువును పునరుద్ధరించాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.




# 16 నుంచి హెచ్ఐసీసీలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-25




**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** : ఈనెల 16 నుంచి 18 వరకు నగరంలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సమావేశం 24వ ఇంధన సామర్థ్యం సమ్మిట్-25ను నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతో ఐది హైదరాబాద్‌లోని సీఐఐ సోహ్రాబ్జీ గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ, జీబీసీ) యొక్క ప్రధాన కార్యక్రమం అన్నారు. ఐది ఇంధన సామర్థ్యం పద్ధతులను ముందుకు తీసుకెళ్లడానికి భారత్ తోపాటు విదేశాల నుండి ప్రధాన పరిశ్రమ సంఘాలు, ప్రముఖ సంస్థలతో పాటు పరిశ్రమ నిపుణులు, నాయకులు, ప్రభుత ్వం, విద్యావేత్తలు కలిసి ఒక ప్రధాన సమావేశం అన్నారు. ఈ సమ్మిట్ 2,500 కు పైగా ప్రతినిధులను ఒకచోట చేర్చి 100 కు పైగా ప్రముఖ వక్తలతో 18 కి పైగా పరిశ్రమ రంగాలను కవర్ చేస్తుందన్నారు.

# 76 ఏళ్ల వృద్ధుడికి స్వదేశీ 'టీర్' శస్త్రచికిత్స

**-విజయవంతంగా నిర్వహించిన కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** : స్వదేశీ మైక్లిప్(మెరిల్) సాంకేతికతతో శస్త్రచికిత్స అవసరం లేకుండా 76 ఏళ్ల రోగికి ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్(టీఈఆర్) విధానంతో బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్స్‌లో క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ హెడ్ డాక్టర్ వి.సూర్య ప్రకాశరావు నేతృత్వంలో వైద్య బృందం విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ తెలిపారు. ఇంత క్లిష్టమైన పరిస్థితిలో స్వదేశీ మైక్లిప్ పరికరాన్ని విజయవంతంగా వినియోగించడం గర్వకారణం అన్నారు. డాక్టర్ వి.సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఎకోకార్డియోగ్రాఫీ మార్గదర్శకత్వంలో మిట్రల్ వాల్వ్‌ను స్థిరంగా ఉంచేందుకు రెండు క్లిప్‌లను సక్రమంగా అమర్చామని, దీంతో మిట్రల్ రెగర్జిటేషన్ సమస్య గణనీయంగా తగ్గిందన్నారు. ఇది కేర్ హాస్పిటల్స్ గ్రూప్‌లో తొలి కేసు అన్నారు. అలాగే హైదరాబాద్‌లో కూడా అరుదైన విజయవంతమైన టీఈఆర్ కేసులలో ఇది ఒకటని తెలిపారు. ఈ విజయంతో కేర్ హాస్పిటల్స్ క్లినికల్ ఆవిష్కరణలు, విశిష్టత పట్ల ఉన్న తన కట్టుబాటును మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ కేసు కేర్ హాస్పిటల్స్‌కే కాదు, దేశవ్యాప్తంగా గుండె చికిత్సలో కూడా ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు.

# రెవెన్యూ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు నూతన భవనాలు కేటాయించాలి

**- ప్రజావాణిలో బిజెపి నాయకుల ఫిర్యాదు**



**మేడ్చల్, సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి):** అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం, శిధిలావస్థలో ఉన్న రెవెన్యూ కార్యాలయాలకు నూతన భవనాలు కేటాయించాలని మేడ్చల్ పట్టణ బిజెపి నాయకులు సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రెవెన్యూ కార్యాలయం పాత గ్రామ కేంద్రంలో శిధిలావస్థలో ఉందని, సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వసతులతో పాటు, పార్కింగ్ సదుపాయం సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు పత్రంలో బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తహసిల్దార్ కార్యాలయంలోని వెనుక భాగం దెబ్బతినడంతో అక్కడ పనిచేసే అధికారులకు, కార్యాలయానికి వెళ్లే ప్రజలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని ఫిర్యాదులో తెలిపారు. కావున జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇట్టి కార్యాలయాలకు నూతన భవనాలను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని మేడ్చల్ పట్టణ బిజెపి నాయకులు కోరారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జకట ప్రేమ్ దాస్, నాయకులు లవంగ శ్రీకాంత్, బీజేవైఎం సీనియర్ నాయకుడు రాగమరుజున్, పుష్ప మల్లారెడ్డి, గౌలికర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25కు లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** గత 25 ఏళ్లుగా విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ రంగాలలో విశేషమైన కృషి చేసి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్న ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు-25కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సేవలను గుర్తించి, ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అందజేస్తామని ఫోరం వెల్లడించించారు.

# పెన్షన్ పెంచాలంటూ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయింపు



**మేడ్చల్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** వికలాంగులు, వితంతువులకు పెన్షన్ పెంపు చేయాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల ఇన్చార్జి డబిల్పురం పరశురాం డిమాండ్ చేశారు. సోమవారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మేడ్చల్ మండలానికి సంబంధించిన వికలాంగులు, వితంతువులు, చేయూత పెన్షన్ దారులు చలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న పెన్షన్ దారులకు ముండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హంసారాని కృష్ణ గౌడ్ మద్దతు తెలిపారు. ప్రభుత్వం తమకు పెన్షన్ పెంపు చేయకుంటే నిరసనలు ఉధృతం చేస్తామని పెన్షన్దారులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాల నరసింహ, కో ఇన్చార్జి జీడిపల్లి శివకుమార్, పెన్షన్ దారులు తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా మల్లారెడ్డి విద్యా సంస్థలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా మల్లారెడ్డి విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన మంచి విద్యను అందించనున్నట్లు మేడ్చల్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు.మంగళవారం అయన  జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన అందుబాటులో ఉండటం లేదని,అయన అభిమానులు ఒకరోజు ముందుగానే బోయిన్ పల్లిలోని ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా అయన మీడియాతో మాట్లాడుతు రాజకీయంగా అనేక పదవులు అనుభవించానని, అదేవిధంగా అనేక విద్యా సంస్థలను నెలకొల్పి ప్రపంచంలోనే నైపుణ్యతతో కూడిన యువతను తయారు చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో దేశంలోని లక్నో,వైజాగ్,కలకత్తా లాంటి ప్రధాన నగరాలలో విశ్వవిద్యాలయాలు నెలకొల్పి మల్లారెడ్డి విద్యాసంస్థలను విస్తరింపచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మేడ్చల్ జిల్లాతో పాటు తెలంగాణ ప్రజల ఆశీర్వాదం తనపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఆయన వెంట యువజన నాయకులు టింకుగౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే కంటోన్మెంట్ వాణి ఏర్పాటు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికే కంటోన్మెంట్ వాణి అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.బోయిన్ పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో ఈనెల10న ఏర్పాటు చేస్తున్న కంటోన్మెంట్ వాణి కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కంటోన్మెంట్ వాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇంజనీరింగ్,పోలీస్,రెవిన్యూ,ఎలక్ట్రిసిటీ,హెల్త్ విభాగాలకు చెందిన అధికారులు,అదేవిదంగా కంటోన్మెంట్ బోర్డు సిఈఓ,కంటోన్మెంట్ బోర్డులోని అన్ని శాఖల అధికారులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని స్థానిక ప్రజలందరు ఉపయోగించుకుని వారి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు.ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఆయన వెంట బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,ముప్పిడి మధుకర్,వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

### - వాల్మీకి నగర్ లో రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్,ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ లోని శివాలయంని అనుకుని ఉన్న కాలనీలో రూ.20 లక్షల నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రోడ్డు పనులను కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్  స్థానికులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాలనీ వాసులకు ఇచ్చిన హామీ మేరకు మొదటగా డ్రైనేజీ పనులు, ఆ తర్వాత మంజీరా వాటర్ లైన్ రెండు పనులు పూర్తయ్యాక రోడ్డు పనులను ప్రారంభించామని అన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ముందుండి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నాక్ ఇంజనీర్ మనోజ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి, చందు, మల్లికార్జున్, ప్రవీణ్,  శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ నగర్ నుండి సోనీ కాంప్లెక్స్ వరకు నూతన బ్రిడ్జి నిర్మించాలి

### - రాజీవ్ గాంధీ నగర్ లో వర్షపు నీరు వెళ్లడానికి మరమ్మత్తు చేసి సైడ్ వాల్ నిర్మించాలి

### - జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ



**బాలానగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోగల పలు సమస్యలపై మూసాపేట్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి కృష్ణ వినతిపత్రం అందించారు. అనంతరం జి కృష్ణ మాట్లాడుతూ కూకట్ పల్లి మండల పరిధిలో బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్ ప్రాంతంలో వర్షాల మూలంగా గత సంవత్సరము నుండి ఇళ్ళలో రహదారిలో నీరు రావటం వచ్చి ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పక్కనే ఉన్న కాలువ మూలంగా రిటనింగ్ వాల్ ఒక వైపే ఉండటం వలన ఈ సమస్య ప్రధానంగా జరుగుతుందని, ఈ ఒక్క విషయంపై హైదరాబాద్ నగర్ మేయర్ కి గతంలో రాజీవ్ గాంధీనగర్, శ్రీశ్రీ నగర్ లో పర్యటించినప్పుడు వారికి ఈ సమస్య తెలిపామని అన్నారు. ముఖ్యంగా శ్రీశ్రీ నగర్, ప్రశాంతి నగర్ సోనీ కాంప్లెక్స్ నూతన బ్రిడ్జి కల్వర్టు నిర్మించడానికి మేయర్ దృష్టికి తీసుకెళ్లామని, రాజీవ్ గాంధీ నగర్ ఇప్పుడున్న బ్రిడ్జ్ వలన వర్షం పడితే రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. కావున ఆ బ్రిడ్జిను వర్షపు నీరు పోవడానికి మరమ్మతు చేయాలని, ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జికి గతంలో రెండు తుములు ఉండేవి ప్రస్తుతం ఒకటే తూము ఉన్నది కావున రెండు తూములుగా ఉండే విధంగా మరమతు చేయగలరని జూనియర్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరితగతిన ఆ పనులను పూర్తయ్యేట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కే మనోచారి పాల్గొన్నారు.

# ఘనంగా బేతేనియ ప్రార్ధన మందిరం 25 వ వార్షిక మహోత్సవ వేడుకలు



### - ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కమ్యూనిటీ హాల్ లో బేతేనియ ప్రార్ధన మందిరం 25 వ వార్షిక మహోత్సవం కార్యక్రమానికి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బేతేనియ ప్రార్ధన మందిరం 25 వ వార్షిక మహోత్సవ సందర్భంగా సంఘ సభ్యులకు, యూత్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవఎఇ సీయోను రాజు, ప్రసంగీకులు జీ.సముయేలు, పాస్టర్ ఆర్.పి దాస్, బ్రదర్. రాయుడు, కిరణ్ అండ్ టీం, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకుడు..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయడానికి ఉన్నత విద్యా బోధన లు బోధిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని బోయినపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ అన్నారు. రసూల్‌పురా 2వ వార్డులోని గన్‌బజార్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం న్ని పురస్కరించుకొని సోమవారం పలువురు ఉపాధ్యాయులను శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రసూల్ పురా లాంటి మాస్ ఏరియాలో పేద విద్యార్థుల కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని విద్యాబుద్ధులు నేర్పుతున్న పాఠశాల ఉపాధ్యాయుల సేవలు అభినంద నీయమని అన్నారు. పాఠశాలలో సుమారు 650మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని వారి కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్,దేవులపల్లి శ్రీనివాస్,శ్యాంరెడ్డి,వహాబ్,అమీర్, హెడ్ మాస్టర్ ప్రవీణ్,ఉపాధ్యాయులు రంగనాథ్ కుమార్,ప్రమిలా,రజియా బేగం,సాయి ప్రకాష్,శ్రీలక్ష్మి,సంతోష్ కుమార్,మాధవి,వరలక్ష్మి,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి విజయం రాజ్యాంగ పరిరక్షణకు నాంది

**- తెలుగు ఎంపీలు పార్టీలకు అతీతంగా ఓటు వేయాలి**

**- మాజీఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** దేశ భవిష్యత్ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి కి ఓటు వేయాలని ఎంపీలకు రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. రేపు జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో కేఎల్ఆర్ ప్రకటన చేశారు. తెలుగు రాష్ట్రాల ఎంపీలు మన ఐక్యతను చాటాలని కోరారు. బీజేపీ, ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యమైన పార్లమెంటరీ వ్యవస్థ, రాజ్యాంగ సంప్రదాయాలు కొనసాగాలంటే ప్రతీ ఎంపీ ఆత్మప్రభోధానుసారంగా ఓటు వేయాలని లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ ఫలాలు ప్రతీ పేదవాడికి అందాలి. కానీ దురదృష్టవశాత్తు ప్రధాని మోడీ హయాంలో కొద్ది మంది కార్పొరేట్ వ్యవస్థలు, వ్యక్తులకు మాత్రమే సబ్సిడీలు, మేలు జరుగుతుందని కిచ్చెన్న వాపోయారు. దేశ సార్వభౌమత్వం, అభివృద్ధి, సంక్షేమం, ప్రగతి అందరికీ అందేలా కృషి చేసే ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి కి మేజార్టీ సభ్యులు మద్దతు తెలపాలని ఎంపీలను కెఎల్ఆర్ కోరారు.

# సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

**- సురవరం సుధాకర్ రెడ్డి గ్రంథాలయం ప్రారంభించిన రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమాన్ని సిపిఐ సొంతం చేసుకోవడం ద్వారా ప్రత్యేక రాష్ట్ర చరిత్ర లో ఆ పార్టీకి ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుందని, ఇందులో కమ్యూనిస్టు అగ్రనాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి కృషి మరవలేనిదని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖరరెడ్డి రిసెర్చ్ సెంటర్‌లోని మాజీ కేంద్ర మంత్రి ఇంద్రజిత్ గుప్తా హాల్‌లో సోమవారం సిఆర్ పౌండేషన్ సలహాదారు,సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ జరిగింది. సిపిఐ జాతీయ కార్యదర్శి,సిఆర్ పౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అధ్యక్షతన జరిగిన సభకు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ,సిఆర్ పౌండేషన్ అధక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖర్ రావు కోశోధికారి వి.చెన్న కేశవరావు,సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి డా.బి.వి.విజయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నీలం రాజశేఖరరెడ్డి రిసెర్చ్ సెంటర్‌లోని సురవరం సుధాకర్‌రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం లోగోను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆవుల మంజులత ఆవిష్కరించగా, గ్రంథాలయాన్ని ముఖ్యఅతిథి డాక్టర్ రియాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి లాంటి గొప్ప నాయకుడి పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం తన చేతుల మీదగా ప్రారంభించే అదృష్టం రావడంతో తన జీవితంలో గొప్ప మైలు రాయి,మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. తాను చిన్నతనంలో విన్న సిపిఐ నాయకులు నల్లమల్ల గిరిప్రసాద్ ఉపనాస్యం తనపై చెరగని ముద్ర వేసిందని విద్యార్థి దశలోనే తను ఆర్ఎస్‌యులో పనిచేశానని తెలిపారు. సిపిఐ ఆధ్వర్యంలో నాడు సోవియేట్ భూమి పత్రిక వచ్చేందని దానిని చూసిన ప్రతిసారి భూతల స్వర్గమైన ఆ దేశం భూభాగంపై ఎనాటికైనా అడుగు పెట్టాలనే కోరిక బలంగా ఉంటేందన్నారు. ఆలాంటి సోవియేట్ యూనియన్ పతనం మానవ నాగరికతలోనే ఓపెద్ద విషాదమని, ఆ దేశం విచ్ఛినం కాకపోయి ఉంటే ప్రపంచానికే ఆదర్శంగా ఉండడంతో పాటు భారత దేశానికి ఓస్ఫూర్తిగా నిలిచేందని ఆయన పేర్కొన్నారు. సోవియేట్ విచ్ఛినం తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం క్రమక్రమంగా బలహీనపడడం, దీంతో ఆస్థిత్వ ఉద్యమాలు రావడం, ఉద్యమ నాయకులు,కమ్యూనిస్టు పార్టీలనే లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపారు. ఆయన నిత్యం అధ్యయశీలుడన్నారు. ఆరోగ్యం బాగా ఉన్నా లేకపోయినా తన అధ్యయాన్ని మాత్రం ఎప్పుడు మరవలేదన్నారు. అలాంటి వ్యక్తి పేరుతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం సముచితమైన నిర్ణయమని ఆనందం వ్యక్తంచేశారు. ప్రముఖులు కల్పన,డాక్టర్ కె.ప్రతిభా,డాక్టర్ రజని,ఎబికె ప్రసాద్,నర్సారెడ్డి,పూర్ణచందర్‌రావు,చంద్రకాంత్, తమ్మారెడ్డి భరద్వాజ, రమేశ్‌బాబు ఆవుల మంజులతలు సురవరం సుధాకర్‌రెడ్డితో తమకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.




# గీతం యూనివర్సిటీలో తెలుగు టైటాన్స్ సందడి




**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్) 12వ సీజన్ సందర్భంగా గీతం యూనివర్సిటీలో పీకేఎల్ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అభిమానులు తెలుగు టైటాన్స్ ఆటగాళ్లను కలుసుకున్నట్లు పీకేఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఇ.ప్రసాద్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గీతం అసిస్టెంట్ డీన్ అరుణ్ కార్తీక్ హాజరైనట్లు తెలిపారు. అభిమానులకు కబడ్డీ క్రీడను మరింత దగ్గర చేయాలనే, అలాగే కొత్త తరానికి కబడ్డీ పట్ల ఆసక్తి పెంచాలనే పీకేఎల్ నిబద్ధతను ఈ కార్యక్రమం మరోసారి చాటిందన్నారు. కబడ్డీ ఆట అభివృద్ధి, యూనివర్సిటీ స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత, యువ క్రీడాకారులను ప్రోత్సహించడంలో పీకేఎల్ పాత్రను అరుణ్ కార్తీక్ వివరించినట్లు తెలిపారు. తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్ మాట్లాడుతూ తాను ఒక చిన్న గ్రామం నుంచి వచ్చానని, కానీ కబడ్డీ నా జీవితాన్ని మార్చేసిందన్నారు.

# ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ వేడుకలు

**- హాజరైన బాలానగర్, అల్లాపూర్ కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, సభిహా గౌసుద్దీన్**



**బాలానగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** మహ్మద్ ప్రవక్త జన్మదిన దినోత్సవం సందర్భంగా ప్రతియేటా నిర్వహించే జష్నే మిలాద్ ఉన్ నబి పర్వదినంలో భాగంగా సోమవారం బాలానగర్‌లో డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ యువకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, మహమ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకుడు, ఖురాన్‌ను బోధించిన వ్యక్తి, ముస్లింలచే చివరి ప్రవక్తగా చెబుతారని, ఆయన జీవితకాలంలో, మత, సైనిక, రాజకీయనాయకుడిగా వ్యవహరించారని, ప్రవక్త మక్కాలో జన్మించారని, (ప్రస్తుత సౌదీ అరేబియా) వారికి చిన్నతనంలోనే తండ్రి, తల్లిని కోల్పోయారని అన్నారు.

# దీపికా క్యాటరింగ్ చైర్మన్ శ్రీనివాస్ సన్మానించిన జిల్లా గణేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మహంకాళి నగర్ నివాసి మాధారపు శ్రీనివాస్ ప్రముఖ ఛానల్ రాజ్ న్యూస్ అద్వర్యంలో వివిధ రంగలవారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బెస్ట్ క్యాటరింగ్ స్వర్విస్ అచీవ్మెంట్ అవార్డ్ దీపికా క్యాటరింగ్ అధినేత శ్రీనివాస్ కు ఇచ్చారు. ఈ శుభ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ రాజ్ న్యూస్ వివిధ రంగాల వారీగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన సంస్థలకు అవార్డులు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సితక్క ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న దీపికా క్యాటరింగ్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాటరింగ్ సర్వీస్ అనేది మాములు విషయం కాదని క్వాంటిటి, క్వాలిటీ టైమింగ్ పక్కాగా పాటించిన వారికి మాత్రమే ఇలాంటి అవార్డుకు అర్హులని, ఇలాంటి అవార్డులు శ్రీనివాస్ మరెన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సూరిబాబు, శ్రీనివర్, రాజ్ న్యూస్ రిపోర్టర్ దామోదర్ రెడ్డి, దీపికా క్యాటరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్లకోల శ్వేత రెడ్డి జ్ఞాపకార్థంగా అన్న ప్రసాద కార్యక్రమం..!

### - రాజాపూర్ మండల బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్




**నందిగామ, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి కి.శే చర్లకోల శ్వేత రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించిన రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్మెన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్, మాజీ డైరెక్టర్ రాజాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, జడ్చర్ల యూత్ వింగ్ అధ్యక్షులు వీరేష్, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, రాజాపూర్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, మల్లేష్, మహేష్, అనిల్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

### - జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య



**శామీర్ పేట్, సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి)** జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. నేటి నుండీ ఈనెల 13వ తేదీ వరకు మేడ్చల్ కోర్టు లో కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న చిన్న తగాదాలకు కేసులు నమోదు చేసుకున్న వారు పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసుశాఖ కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలనుపెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 42, ఇతర శాఖలు %- 22, % మొత్తం 64 దరఖస్తులు అందాయని ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లాఅధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్‌లో ఆప్త బిజినెస్ ఫోరం సమావేశంలో పాల్గొన్న మిరియాల రాఘవరావు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** అమెరికా డల్లాస్‌లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో బిజినెస్ ఫోరం సమావేశం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి భారత ప్రముఖ పరిశ్రమవేత్త మిర్యాల రాఘవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు.ఆయన రాకను ఆప్త సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.సమావేశంలో మిర్యాల రాఘవరావు వ్యాపార అవకాశాలపై తన అనుభవాలను పంచుకుంటూ, మన భారత దేశంలో విస్తారమైన పెట్టుబడి అవకాశాలున్నాయి.ముఖ్యంగా హైటెక్, స్టార్టప్, తయారీ రంగాలలో పెట్టుబడులు పెడితే మంచి లాభాలను పొందడమే కాకుండా,ఉద్యోగ సృష్టికి దోహదపడుతుంది అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కాటలిస్ట్ ప్రోగ్రాం ద్వారా ఎన్నోమంది యువ పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శకత లభించిందని, అలా ఏర్పడిన స్టార్టప్‌లు ఈరోజు విస్తరిస్తున్నాయని గుర్తుచేశారు.అలాగే, ఆప్త సభ్యుల సహకారంతో హైదరాబాద్‌లోనే ఒక ప్రత్యేక ఆఫీసు ఏర్పాటు చేస్తే, అమెరికాలో ఉన్న తెలుగు వ్యాపార వేత్తలు మరియు భారతదేశ పారిశ్రామికవేత్తల మధ్య సరళమైన అనుసంధానం ఏర్పడి అందరికీ మేలు జరుగుతుందని సూచించారు. ఉద్యోగాలు కావాలనుకునే వారికి ఆప్త ఒక వేదికగా ఉపయోగపడితే, పరస్పర సహకారం మరింత బలపడుతుందని ఆయన తెలిపారు.డల్లాస్ అభివృద్ధి చెందుతున్న ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతున్నందున ఇక్కడ పెట్టుబడులు పెట్టడం కూడా భవిష్యత్తులో మరింత లాభదాయకంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికాలోని తెలుగు సమాజం వ్యాపార అవకాశాలను వినియోగించుకోవడంతో పాటు భారతదేశంలో కూడా పెద్దగా పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో పాల్గొన్న వారు ఏలూరి నటరాజ్ (ఎక్స్-ఆప్త అధ్యక్షుడు)తేజ్ పాక్యాల (బిజినెస్ ఫోరం కన్వీనర్)ఉమా శీతల,శ్రీనిరావు శీలం,శరత్ కవి,సుబ్బు చెన్నం,బత్తుల సురేష్ చిలంకుర్తిఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో, వ్యాపార ఉత్సాహభరిత చర్చల మధ్య విజయవంతంగా ముగిసింది. సభ్యులు రాబోయే రోజుల్లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను నిర్వహించి సమాజానికి, వ్యాపార పరిసరాలకు మేలు చేయాలని ప్రతిజ్ఞించారు.



# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటాను

### - మొయినాబాద్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ పార్టీ జగన్మోహన్ రెడ్డి
### - పెద్ద మంగళారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా షూస్ పంపిణీ



**మొయినాబాద్: సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తన ప్రోత్సాహం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని వారికి అండగా ఉంటానని మొయినాబాద్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ పార్టీ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఆయన తన సొంత నిధులతో షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్నారని వారికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. విద్యార్థులకు అవసరమైన ఇతర సామాగ్రిని కూడా అందజేస్తానని చెప్పారు. అంతేకాకుండా పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను డోజర్ సహాయంతో తొలగించి చదును చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు ఉమాదేవి, అలివేలు, బీబీ హాజ్రా, గ్రామస్తులు వీరారెడ్డి, ఓం రెడ్డి, రాజేందర్ రెడ్డి, శంకర్, మల్లేష్, నిజాం, జనార్దన్ రెడ్డి, నరసింహ, ప్రశాంత్ పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ-2025 కోసం ఓటర్ల జాబితా

### - అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన
### - మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సర్క్యులర్ నంబర్లు 116, టీజిఎస్ఈసి పి ఆర్,2025, 128 టీజి ఎస్ఈసి,పి ఆర్ /2025, తేది 30.08.2025 ప్రకారం, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ-2025 కోసం ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురణ షెడ్యూల్‌ను అనుసరించి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఎంపీపీ మహేశ్వరం కార్యాలయంలో తేది 06.09.2025న ప్రచురించబడ్డాయని మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మహేశ్వరం మండలం, సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక అంశాలను



పరిగణలోకి తీసుకొని రాజకీయ పార్టీల సమావేశం తేది 08.09.2025న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11:00 గంటలకు ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి , సీనియర్ సహాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో స్వల్ప అగ్ని ప్రమాదం

**ఘట్ కేసర్, సెప్టెంబర్,8 (ప్రజా జ్యోతి)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో ప్రమాదవశాత్తు ఒక గుడిసెలో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది.దీంతో గుడిసెలో ఉన్న కొన్ని నిత్యవసర సరుకులు పాక్షికంగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తక్షణసాయంగా బాధ్యత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ దేవుడి పూజలో వెలిగించిన దీపం కారణంగా మంటలు వ్యాపించాయని చుట్టుపక్కల వాళ్ళు గమనించి మంటలు ఆర్పడంతో బారీ ప్రమాదం తప్పిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం డి మజార్,బర్రె నాగరాజు,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**మేడ్చల్, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి)**: విద్యార్థులందరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉంటామని గుండ్ల పోచంపల్లి పురపాలిక కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపలిటి పరిధి గౌడవెల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తడి, పొడి చెత్తతో పాటు బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చవద్దని, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్తను వేరువేరు డబ్బాలో వెయ్యాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అంటు రోగాలు రావని, ఈ విషయంలో ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరువేరు చేసి రెండు బాక్సుల్లో వేయాలని విద్యార్థులకు చెప్పారు. అసలే వర్షాకాలమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎట్టి పరిస్థితుల్లో చెత్త వేయొద్దని, అంతేకాకుండా కాలుష్యం పెరిగినందున బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చవద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను




కాల్చడం నిషేధమని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా తమ తల్లిదండ్రులకు విద్యార్థులందరూ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సత్యం, నరసింహారెడ్డి కార్యాలయ సిబ్బందీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్



**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జెడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాల తుది ఓటరుజాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా అదనపుకలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంనిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందనిఅన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనాఅభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి,అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడంజరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలనికోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీ.ఈ.ఓ రంగరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎన్. మహేష్, ఆవుల యాదయ్య, కె.రాజ్ కుమార్, బిఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్, బిజెపి నుండి కె.అనంతయ్య గౌడ్, అంబాజీ శ్రీనివాస్ ,సిపిఐ(యం) నుండి పగడాల యాదయ్య, సిపిఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టిడిపి నుండి జె. రవీందర్, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధన రంగంలో కొత్త అధ్యాయం

**అమీర్ పేట్,సెప్టెంబర్8(ఆంధ్రప్రభ) :** అంతరిక్ష పరిశోధనలు ఆవిష్కరణల్లో ముందంజలో నిలవాలనే లక్ష్యంతో అనురాగ్ యూనివర్సిటీ కీలక ముందడుగు వేసిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపగ్రహ రంగంలో అద్భుత విజయాలు సాధిస్తున్న హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక స్టార్టప్, ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్ తో సహకరించేందుకు ముందుకు వచ్చిందని అన్నారు. ఈ మేరకు రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నాయని తెలిపారు. ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్‌ను సందర్శించిన సందర్భంగా, ఆ సంస్థ ప్రతినిధులు తమ అధునాతన ఆవిష్కరణలను అనురాగ్ యూనివర్సిటీ బృందానికి వివరించారు. కేవలం 10 నెలల్లోనే రూపొందించి, 2023 ఫిబ్రవరిలో ఇస్రో ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వి – డి2 ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన భారతదేశపు తొలి సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ నానోశాటిలైట్ జానుస్ 1 గురించి తెలియజేశారు. అలాగే, 150 కిలోల బరువు గల ఎక్స్‌డీశాట్ – ఎం 600 అనే ఉపగ్రహ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయడం, భారతదేశపు తొలి ప్రైవేట్ ఎల్ బ్యాండ్ ఎస్ఏఆర్ శాటిలైట్‌ను నిర్మించడానికి ఇతర సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం వంటి విషయాలను కూడా వారు వెల్లడించారు. ఈ సందర్శన అనంతరం, అనురాగ్ యూనివర్సిటీ,



ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, మరియు యూనివర్సిటీ నిర్మించే ఉపగ్రహాల అభివృద్ధి, ప్రయోగానికి నిపుణుల మార్గదర్శనం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ చొరవ విద్యార్థులు, అధ్యాపకులకు ఉపగ్రహాల తయారీలో చేతులు కలిపేందుకు, భారతదేశ అంతరిక్ష పరిశోధనా రంగానికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు.

## విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** గాంధీభవన్ లోని ఇందిరా భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, బిసి డిక్లరేషన్ గురించి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**- ప్రజావాణిలో వేతనాలు చెల్లించాలని ఆర్డిఓకు వినతిపత్రం అందజేత**



**చేవెళ్ల సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):**గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రం పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రజావాణిలో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికులు గత రెండు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ పోషణ కష్టంగా మారిందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించని యెడల సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి చాకలి మల్లయ్య, శబరి మండల అధ్యక్షులు బర్క సత్తయ్య, అధ్యక్షులు రాములు, అంతమ్మ, సాయిలు, లక్ష్మయ్య, చేవెళ్ల డివిజన్లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జియగూడ ఇమంపురాలో రెండు గణేష్ లడ్డూల వేలం

**-కైవసం చేసుకున్న కుమ్మరికుంట్ల శ్రీకాంత్, ఎన్నాళ చేతన్**

**-నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** : జియగూడ డివిజన్ లోని ఇమంపురాలో నవ భారత సంఘం ఎమ్.సి.ఎచ్ కమ్యూనిటీ హాల్ గణేష్ వద్ద 11 రోజులు పూజలందుకున్న, ఎంతో పవిత్రమైన రెండు లడ్డులను నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో రెండు లడ్డుల వేలం పాట జరిగింది. హోర హెూరీగా జెరిగిన వేలం పాటలో సంఘం సభ్యులు, జీయగూడ ఇమంపురాకు చెందిన అనేక మంది భక్తులు లడ్డుల వేలం పాటలో పాల్గొన్నారు. హోర హెూరి పోరోలో పెద్ద లడ్డును కుమ్మరికుంట్ల శ్రీకాంత్ రూ.1,15,000 కు కైవసం చేసుకున్నారు. అలాగే చిన్నలడ్డును ఎన్నాళ చేతన్ రూ.31,600 వేలకు కైవసం చేసుకున్నారు. అనంతరం నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ కుమ్మరికుంట్ల శ్రీకాంత్, ఎన్నాల చేతన్ లను శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవ భారత సంఘం సంఘం ఉపాధ్యక్షులు జి.వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వై.జస్వంత్ కుమార్, కోశాధికారి మధిర మహేష్, సంఘం ప్రతినిధులు బి.శివ కుమార్, డి.సంతోష్ కుమార్, డి.లక్ష్మినారాయణ, జి.మహేందర్, చాట్ల ఆనంద్ కుమార్, ఎం.నరేశ్, సి.నర్సింగ్ రావు, ఎం.దర్శన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నాం ు. ఈ సందర్బగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ మాట్లాడుతూ 11 రోజులు పూజలందుకున్న గణేష్ లడ్డులను భక్తులు వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకోవడం చాలా ఆనందాన్ని ఇంచ్చిందని అన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**- షాహీన్ నగర్ ప్రమాదం తరువాత ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన**
**- బాలాపూర్ సిఐ సుధాకర్ ఎస్ఐ ప్రసాద్ పోలీసుల బృందం**



**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని బాలాపూర్ సిఐ సుధాకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాహీన్ నగర్ మెట్రో పెట్రోల్ బంక్ వద్ద ఇన్స్పెక్టర్ ఎం. సుధాకర్, ఎస్ఐ ప్రసాద్ వారి బృందం ఇటీవల జరిగిన షాహీన్ నగర్ ప్రమాదం (ఒక యువకుడు మృతి, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు) అనంతరం ప్రత్యేక వాహన తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా హెల్మెట్ ధరించని రైడర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి, తల రక్షణ ఎంత ప్రాణాలను కాపాడుతుందో అవగాహన కల్పించారు. అలాగే మోటార్ సైకిల్ నడిపే మైనర్లకు కఠిన హెచ్చరికలు జారీ చేసి, పిల్లలకు స్కూల్‌కి వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను సూచించారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** సోమవారం నాడు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, మహేశ్ కుమార్ గౌడ్ నిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా సరఫరాలో ఎప్పటికప్పుడు చర్యలు

**- మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**- ఇప్పటికి 435 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**



**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** యూరియా కొరతను అధిగమించేలా రైతులందరికీ యూరియా సరఫరాను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ అన్నారు. సోమవారం మరో విడతగా పిఎసిఎస్ వద్ద 250 మంది రైతులకు టోకెన్ల ద్వారా యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. దాదాపు 16,000 మంది రైతులు ఉండగా సాగులో ఉన్న 13,000 మంది రైతులకు 10,100 ఎకరాలకు గాను 7000 మంది రైతులకు ఇప్పటికి మొత్తం 435 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామన్నారు. దఫాల వారీగా రైతులందరికీ యూరియానను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యూరి యా కొరతకు అనుగుణంగా మరో రెండు రోజుల్లో యూరియా లోడ్ రానుందని చెప్పారు. రైతులందరికీ యూరియాను సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు ముందస్తుగానే క్యూలో నిలబడి యూరియా సరఫరా కోసం ఎదురు చూడక తప్పడం లేదని కొందరు రైతులు తమ అసహనం వ్యక్తం చేశారు. యూరియా కొరకు అనుగుణంగా పూర్తిస్థాయిలో రైతులందరికీ యూరియా అందేలా చూడాలని పలువురు రైతులు తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**- ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన బడంగ్పేట్ మున్సిపల్ అధికారులు**
**- కలుషితమైన నీటిని వాడుతున్న విద్యార్థులు**
**- ఇంత జరుగుతున్న అధికారుల విద్యాశాఖ నిర్లక్ష్యం**
**- బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి**
**- రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి**





**మహేశ్వరం, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి)** ప్రజల ప్రాణాలతో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, విద్య శాఖ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఉన్న అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రంధ్రం గ్రామ ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టింది. పాఠశాల విద్యార్థులు అన్నం తిన్న తర్వాత అదే రంధ్రం నుండి వచ్చిన నీళ్లతో చేతులు, ఎంగిలి ప్లేట్లు కడుగుతున్నారు. ఇదే ట్యాంక్ నీటిని గ్రామ ప్రజలకు తాగునీటిగా సరఫరా చేస్తున్నారు. దీంతో మొత్తం బడంగ్పేట్ ప్రజలకు వ్యాధులు వ్యాపించే తీవ్ర ప్రమాదం తలెత్తుతోందని అన్నారు.ఈ భయంకరమైన పరిస్థితిని ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, శానిటేషన్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదు. మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమస్య పెద్ద ఎత్తున బయటపడినా, అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఇంతటి నిర్లక్ష్యం చూపడం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం గౌరవనీయమైన పదవుల్లో కూర్చున్న అధికారులపై మచ్చతెచ్చే వ్యవహారం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తాత్కాలికంగా బీజేపీ నాయకులు స్వయంగా జాలితో ఆ రంధ్రాన్ని కప్పి మూసివేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి గారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ఇలా నిర్లక్ష్యం ప్రదర్శించడం అసహ్యం. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే బీజేపీ ఊరుకోదు. సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, పాఠశాల ముందు భారీ స్థాయిలో ధర్నా చేస్తాం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ స్పష్టంగా హెచ్చరిస్తోందని తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలని,కలుషిత నీటి సరఫరాను ఆపి, ట్యాంక్ రంధ్రాన్ని శాశ్వతంగా మూసివేయాలి, ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి,లేకపోతే %-% ప్రజల ప్రాణాలను రక్షించడానికి అవసరమైతే ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని బీజేపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కుంటి భాస్కర్, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్రిసెట్టి సైదులు,ప్రవీణ్ గౌడ్, బంగారు సాహిల్ ముదిగొండ అశ్విన్ బంటి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**
**5వ డివిజన్ సౌభాగ్య నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**
**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాళీ మందిర్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** స్వచ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ సహకరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్ సౌభాగ్యనగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్, కాళీ మందిర్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.
ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ స్వాతి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి తాగునీటి సరఫరా

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాలాజీకి సన్మానం

**- సన్మానించిన దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా**



**చేవెళ్ల సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):** ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు కే బాలాజీ సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద ప్రభుత్వ పాఠశాలలో మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా శాలువాతో సన్మానించి బాలాజీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులే ప్రధాన కారణమని అన్నారు. సమాజంలో అజ్ఞానాన్ని తొలగించి వెలుగులు నింపేది ఉపాధ్యాయులని వారి సేవలను వెలకట్టలేమని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాలాజీ మాట్లాడుతూ.. ఈ అవార్డు నా జీవితంలో గొప్ప గుర్తుగా నిలిచిపోతుందన్నారు. అందరి ఆశీస్సులు ఆదరణ వల్లే ఈ గౌరవం పొందడం సాధ్యమైందని తెలిపారు. ఈ గౌరవానికి కారణమైన నా గ్రామానికి అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం కిష్టయ్య, మల్లయ్య, నర్సింలు, ఎర్పుల ఆనంద్ మాచన్పల్లి యాదయ్య, ఏర్పుల అంజయ్య, బేగారీ అనిల్, తెలుగు మల్లేష్, బోడ రామయ్య, నర్సింలు,బ్యాగరి ప్రభు, దప్పు రాజు, బోడ ప్రకాష్, బోడ పవన్ కుమార్, బేగరీ అనిల్, బోడ రామయ్య, మాల నరసింహులు, బేగరీ దేవయ్య మాచనపల్లి యాదయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో టీచర్ల సేవలు వెలకట్టలేనివి

**తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి**

**పదోన్నతిపై వెళ్ళిన టీచర్లకు ఘనంగా సన్మానం**

**సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**



**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టి అన్నారం ప్రైమరీ స్కూల్లో పదోన్నతిపై వెళ్లిన టీచర్లు రూప్ సింగ్, వసంతలక్ష్మిలతో పాటు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా బాచారం ప్రైమరీ స్కూల్ నుండి బదిలీపై వచ్చిన డి.విశ్వప్రసాద్ లను సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని చెప్పారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఇంటిలో కంటే పాఠశాలలోనే ఎకువ సమయం గడుపుతారని తద్వారా గురువుతో అనుబంధం పెరుగుతుందన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. గురువుల సూచనలు పాటించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ,సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, రజినికాంత్ రెడ్డి, పావని, దివ్య, అభినవ్ రెడ్డి, భ్రమర తేజ, పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ తో కేసుల సత్వర పరిష్కారం

**- విశ్రాంత జడ్జి సాంబశివరావు**

**చేవెళ్ల సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):**లోక్ అదాలత్ తో కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని విశ్రాంత జడ్జి సాంబశివరావు అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కోర్టు సముదాయంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత జడ్జి సాంబశివరావు పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ 74 కేసులు పరిష్కారం అయ్యాయని 96500 రూపాయలు జరిమానాల ద్వారా వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ కేసులు లోక్ అదాలత్ లో సత్వర పరిష్కారం లభిస్తుంది అన్నారు. ట్రాఫిక్ సిఐ వెంకటేశం మాట్లాడుతూ.. వాహనదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.







**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు**

**గోదావరి నుండి 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలింపు**

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**7360 కోట్ల నిధులతో గోదావరి జలాల తరలింపుకు గండిపేటలో మంత్రులు శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్, ప్రకాష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం ఉస్మా న్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, 3 శంకుస్థాపన కు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమని అన్నారు. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు.1965 లో మంజీరా నది నుంచి, 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని, నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవని అన్నారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందని ముఖ్యమంత్రి తెలిపారు.కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా వాసులు ఫ్లోరైడ్, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషతుల్యమైన మూసీని ప్రక్షాళన చేస్తానని నల్లగొండ జిల్లా ప్రజలకు ఆనాడే మాట ఇచ్చానని, ఇందుకోసం మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశామని, ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని, ఇందులో 16 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి కోసం, 4 టీఎంసీల ను చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు ఎందుకు మూసీ నది ప్రక్షాళన చేయలేదన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్ తరలిస్తున్నాం, ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు.ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9 న తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తామని అన్నారు.ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మా ప్రభుత్వం తిప్పికొడుతుందని ఆయన తెలిపారు.ఇది ఇందిరమ్మ రాజ్యం.. పేదోళ్ల రాజ్యం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందిని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, కోటిన్నరకు పైగా జనాభా ఉన్న నగరానికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నగరానికి నిజాం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రాష్ట్రం వచ్చిన పదేళ్లలో గత ప్రభుత్వం గోదావరి నుంచి చుక్క నీరు అందించలేదన్నారు.రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని , మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జంటనగర వాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నామని, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, నగరవాసులకు అంతర్జాతీయ జీవన ప్రమాణాలను ఒదించాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ముదిరాజ్ సంఘం చైర్మెన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, తలారి మల్లేష్, వేణు గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, ముంగి జైపాల్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం





**చేవెళ్ళ సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):** భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తూళ్ల వీరేందర్ గౌడ్ ను చేవెళ్ల పట్టణ కేంద్రంలో సోమవారం భాజపా నాయకులు శాలువాతో సన్మానించారు. పరిగిలో పార్టీ నేతలు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కార్యక్రమం ముగించుకొని చేవెళ్ల మీదుగా హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో చేవెళ్లలో నేతలు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. సన్మానించిన వారిలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, శర్వలింగం,నాగరాజు, బర్ల కృష్ణ, అభిషేక్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ జూన్ 2025 కి 46వ త్రైమాసిక సమీక్ష సమావేశం

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ హెచ్ ఓ బ్యాంక్ స్ట్రీట్, కోటి, హైదరాబాద్




తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ ఎల్ బి సి) సోమవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో తన 46వ త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది మరియు జూన్ 2025తో ముగిసిన త్రైమాసికానికి తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకుల పనితీరును సమీక్షించింది. ఈ సమావేశంలో ఈ క్రింది వారు పాల్గొన్నారు: భట్టి విక్రమార్క మల్లు, ఉప ముఖ్యమంత్రి %ఽ% ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్రం. సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక), తెలంగాణ ప్రభుత్వం ఎం. రఘునందన్ రావు ఐఏఎస్,కార్యదర్శి (వ్యవసాయం), తెలంగాణ ప్రభుత్వం రుచి ఆస్థానా శ్రీనివాస్ హనుమాన్కర్, చీఫ్ జనరల్ మేనేజర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్. ఉదయ్ భాస్కర్, సిజిఎం,నాబార్డ్, హైదరాబాద్ డి దివ్య, ఐఏఎస్, సీఈఓ, ఎస్ ఇ ఆర్ పి, తెలంగాణ ప్రభుత్వం షేక్ యాస్మీన్ బాషా, ఐఏఎస్,ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ డైరెక్టర్, తెలంగాణ ప్రభుత్వం సహదేవన్ రాధాకృష్ణన్, సీజీఎం, ఎస్ బి ఐ, హైదరాబాద్ సర్కిల్ సతీష్ కుమార్, జిఎం, ఎస్బిఐ %ఽ% కన్వీనర్, ఎస్ఎల్ బిసి,తెలంగాణ.తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వంలోని లైన్ విభాగాల నుండి సీనియర్ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, ఆర్ ఆర్ బి లు, ఎస్ ఎఫ్ బి లు, చెల్లింపు బ్యాంకుల నుండి కార్యనిర్వాహకులు, వివిధ వ్యవసాయ ఎం ఎస్ ఎం ఈ సమాఖ్యల ప్రతినిధులు తదితరులు,2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణలోని బ్యాంకుల పనితీరును హైదరాబాద్ సర్కిల్‌లోని ఎస ్బిఐ సిజిఎం సహదేవన్ రాధాకృష్ణన్ ఈ క్రింది విధంగా ప్రదర్శించారు. జూన్ 2025 త్రైమాసికంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 23,883 కోట్లు పెరిగాం ు.మొత్తం డిపాజిట్లు రూ. 8,64,312 కోట్లుగా ఉన్నాయి. బ్యాంకులతో మొత్తం అడ్వాన్సులు రూ. 12,021 కోట్లు పెరిగాయి మరియు అన్ని బ్యాంకుల అడ్వాను ్సలు రూ. 10,93,382 కోట్లుగా ఉన్నాయి సిడి నిష్పత్తి 100 శాతం కంటే ఎక్కువ ా ఉంది మరియు త్రైమాసికం చివరి నాటికి ఇది 126.50% వద్ద నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు, వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల కృషిని ప్రశంసిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలని బ్యాంకులను కోరారు. మానవీయ స్ఫూర్తితో సామాజిక లక్ష్యాలతో పాటు వాణిజ్య లక్ష్యాలను సాధించాలని ఆయన బ్యాంకులకు సూచించారు. వ్యవసాయం, బలహీన వర్గాలు మరియు స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంపై ఎక్కువ దృష్టి పెట్టడంలో బ్యాంకులు ఉదారంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సకాలంలో రుణాలు అందించడంలో అన్ని బ్యాంకుల మద్దతును ఆయన కోరారు. ఇంకా, మరిన్ని సూక్ష్మ సంస్థలు క్రెడిట్ లింక్ చేయబడాలని, ఇది పెద్ద ఎత్తున వ్యవస్థాపకత మరియు ఉపాధిని సృష్టిస్తుందని ఆయన తెలియజేశారు. ఉద్యానవన, పామాయిల్ కార్యకలాపాలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి క్రెడిట్‌పై దృష్టి పెట్టాలని ఆయన బ్యాంకులను కోరారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన %నూవీ% ప్రాజెక్టులో చురుకుగా పాల్గొనాలని ఆయన బ్యాంకులను కోరారు. ఇంకా, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు 4.50 లక్షల ఇందిరమ్మ గృహాలను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రధాన గృహనిర్మాణ పథకాన్ని రూపొందించిందని, దీని ప్రాజెక్టు వ్యయం రూ.5.00 లక్షలు అని గౌరవనీయులైన డిప్యూటీ సీఎం తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చురుగ్గా పాల్గొనాలని, ప్రాధాన్యతా రంగ రుణాల కింద లబ్ధిదారులకు గృహ రుణాలను అందించాలని ఆయన అన్ని బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వృద్ధి ప్రయాణంలో చురుకైన పాత్ర పోషించినందుకు బ్యాంకర్లను ఆయన అభినందించారు.తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (వ్యవసాయం) ఎం. రఘునందన్ రావు ఐఏఎస్ వ్యవసాయ రంగంలో బ్యాంకర్ల పాత్రను నొక్కి చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు రుణాలు మరియు పెట్టుబడి రుణానికి సంబంధించిన ఇతర కార్యకలాపాలపై మరింత దృష్టి పెట్టాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. ఆయిల్ పామ్ సాగు జీవిత చక్రంలో విత్తనాలు వేయడం నుండి తుది ఉత్పత్తి వరకు ఎండ్ టు ఎండ్ రుణాలను విస్తరించాలని ఆయన బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఆర్థిక)సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్,ప్రాధాన్యతా రంగ రుణాలపై,ముఖ్యంగా ఎం ఎస్ ఎం ఈ, విద్య మరియు గృహనిర్మాణ విభాగాలకు ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంకా, ప్రాధాన్యతా రంగ రుణ లక్ష్యాలను అధిగమించాలని మరియు సమాజంలోని అన్ని ప్రాంతాలకు అవసరమైన వారికి రుణాలు అందించాలని ఆయన బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి దివ్య, ఐఏఎస్, డైరెక్టర్ (హార్టికల్చర్ %ఽ% సెరికల్చర్), ప్రభుత్వ. తెలంగాణ,రుచి ఆస్థానా శ్రీనివాస్ హనుమాన్కర్, చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్.బి.ఐ, హైదరాబాద్, ఉదయ్ భాస్కర్, సిజిఎం,నాబార్డ్, హైదరాబాద్, మరియు శ్రీ సతీష్ కుమార్, జి ఎం ఎస్బిఐ %ఽ% ఎస్ ఎల్ బి సి, తెలంగాణ, కన్వీనర్ కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రియవ్రత మిశ్రా ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

# రైతుల ప్రయోజనాల కోసమే మార్కెట్ కమిటీ లు పని చేయాలి



### రైతులు తీసుకువచ్చిన సరుకుకు గిట్టుబాటు ధర కల్పించేలా చొరవ చూపాలి
### గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పనితీరు అభినందనీయం.
### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)**
సోమవారం ఉదయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులతో కలిసి బాటసింగారం పండ్ల మార్కెట్ ను సందర్శించి సమీక్ష నిర్వహించి బత్తాయి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ కమిటీలు చొరవ చూపాలని సూచించారు.సమావేశం అనంతరం బత్తాయి మార్కెట్ ను సందర్శించారు,ముఖ్యంగా రాష్ట్రంలో బత్తాయి దిగుబడి క్రమేపీ తగ్గుతుందని,అయితే బాటసింగారం పండ్ల మార్కెట్లో బత్తాయి రైతులకు చెల్లించే గిట్టుబాటు ధర విషయంలో సంతృప్తి గా ఉందని తెలిపారు.ఉద్యానవన పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.రాష్ట్రంలో అన్ని మార్కెట్ల కమిటీల పనితీరును సమీక్ష చేస్తున్నామని,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ని సమీక్ష చేశామని కమిటీ అధికారుల పనితీరు చాలా బాగుందని కితాబు ఇచ్చారు,కోహెడ లో ఏర్పాటు చేయబోయే మార్కెట్ నిర్మాణం అతి త్వరలోనే ప్రారంభమవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు సునీల్ రెడ్డి(భూమి సునీల్ ) తో పాటు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్. బాస్కర చారి, సభ్యులు అంజయ్య,బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,నర్సింహ,గణేష్ నాయక్,గోవర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం.తో పాటు మార్కెట్ డిడి ప్రసాద్ రావు,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్ తో పాటు పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సన్మానం

### - సన్మానించిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** మహేష్ కుమార్ గౌడ్ టిపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్.ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ తెలిపినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల వద్దకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. అర్హులైన ప్రజలంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని పలువురు నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు. పలువురు నాయకులు కార్యకర్తలు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఓటర్ ముసాయిదాపై వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**చేవెళ్ల సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):** ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ, పోలింగ్ స్టేషన్లపై సోమవారం చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో స్థానిక ఎంపిడిఓ హిమబిందు సమావేశాన్ని నిర్వహించారు. కాగా సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేవని హిమబిందు తెలిపారు.

# విద్యుత్ షాక్ కు గురై పాడిగేదే మృతి

### అధికారులు తనను ఆదుకోవాలని కోరిన రైతు

**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** విద్యుత్ షాక్ కు గురై పాడిగేదే మృత్యువాత పడింది. మండల పరిధిలోని సింగారం గ్రామంలో రైతు కురుమూర్తి రాములుకు చెందిన పాడిగేదే సోమవారం ఉదయం 10 గంటల సమయంలో రోజు మాదిరిగానే మేత కోసం వెళ్ళింది. గ్రామానికి సమీపంలోనున్న ట్రాన్స్ఫార్మర్ వద్ద పాడి గేదే మేత మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్దనున్న విద్యుత్ తీగల కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతితో రైతు రాములు కన్నీటి పర్యంతమయ్యాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన పాడి గేదే మృతి చెందిందని రైతు విచారం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడం వల్ల గేదె మృతి చెందిందని ఆవేదన చెందారు. గేదె తోనే తన జీవనాధారం అని గేదెను కోల్పోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది అన్నారు. దాదాపు లక్ష రూపాయలు విలువచేసే గేదె మృతి చెందిందని ఎలాగైనా అధికారులు తనను ఆదుకొని పరిహారం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.



# అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య

**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నందివనపర్తిలో అత్యాచారానికి గురైన మైనర్ బాలిక బాధితురాలు కుటుంబాన్ని సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆధ్వర్యంలో ఆ నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడారు. 15 ఏళ్ల మైనర్ బాలికను మాయమాటలతో నమ్మబలికి అత్యాచారానికి పాల్పడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఊర వతలనున్న గెస్ట్ హౌస్ లోనికి బాధితురాలిని బైక్ పై తీసుకెళ్లి నోరు మూసి అత్యాచారం చేసి చంపేందుకు ప్రయత్నించారని తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అత్యాచారానికి పాల్పడడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరై విలపించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఫోక్సో చట్టం ప్రకారం అత్యాచారానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితురాలి కుటుంబానికి రక్షణ కల్పించి ప్రభుత్వం ద్వారా 25 లక్షల రూపాయల సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్ర బిజెపి కార్యదర్శిగా కొప్పు భాష నియామకం

## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు



**యాచారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర ఎస్సి మోర్చా మాజి అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర కమిటీ లో కార్యదర్శి గా నియమితులయ్యారు. కొప్పు భాష నియామకం పట్ల పలువురు బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తమ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు అందరికీ వెన్నంటే ఉంటూ కార్యకర్తలకు నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తూనే పార్టీ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారని పలువురు నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఇందుకు అనుగుణంగా బీజేపీ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నియమితుల వడం హర్షించదగిన శుభ పరిణామం అని పార్టీ శ్రేణులందరికీ గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో భాష.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే మరిన్ని ఉన్నత పదవుల్ని అధిరోహించాలని నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

## -ఒక బస్తాతో సరిపెట్టిన సొసైటీ నిర్వాహకులు

## -ఆందోళన వ్యక్తం చేస్తున్నా రైతులు



**తాండూర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి:–** రైతులకు సరిపడా యూరియా సరఫ రా చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉద యం నుండి ఎండలో నిరీక్షించిన కూడా ఒక్కో రైతుకు ఒక బస్తా యూరి యా మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎల్మ కన్నా కోఆపరేటివ్ సొసైటీ నిర్వా హకులపై రైతులు మండిపడుతున్నారు. 200 యూరియా బస్తాలు రావడంతో రైతులందరికీ సరఫరా చేయాలనే ఉద్దేశంతోనే ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున యూరియా సరఫరా చేసినట్లు సొసైటీ నిర్వాహకులు చెప్పారు. దీంతో వరి పంట సాగు చేస్తున్న రైతులు మాట్లాడుతూ తనకు ఉన్న రెండు ఎకరాల పొలములో వరి పంట సాగు చేశానని ప్రస్తుతం ఒక బస్తా మాత్రమే యూరియా ఇవ్వడంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు..



**పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :**ప్రపంచ దేశాల్లో అత్యంత ప్రభావంతమైనటువంటి నాయకులు, భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాల ని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు. పరిగి పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొక్కుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా పక్షం జిల్లా స్థాయి కార్శాలకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ మాట్లాడు తూ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు దాదాపు 15 రోజులపాటు సేవాపక్షం కార్యక్రమాలకు జాతీయ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి మండలంలో అలాగే బూత్ స్థాయిలో కూడా నరేంద్ర మోడీ యొక్క 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ 15 రోజులపాటు జిల్లా, మండల స్థాయిలో రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, పేదల కోసం వైద్య శిబిరాలు, మోడీ విజయాలపై ఫోటో ఎగ్జిబిషన్లు, మేధావులతో సదస్సులు, మొక్కలు నాటడం, పండిట్ దీన్ దయలు ఉపాధ్యాయ యొక్క జయంతి కార్యక్రమాలు, కార్యకర్తల ఇంట్లో సహా పంక్తి భోజనాలు, స్వదేశీ సమ్మేళనాలు, దివ్యాంగులకు, నిస్సహాయులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కుట ుంబంలో ఒక వ్యక్తి జన్మదిన ఉంటేనే ఎంతో ఆనందంగా జరుపుకునేటటువంటి మనము దేశమే కుటుంబం గా భావిస్తూ, భారతదేశంలో ఉండే ప్రతి పౌరుడు కూడా తల ఎత్తుకొని నిలబడేలా దేశ ప్రతిష్టతను ప్రపంచంలో అగ్రగామికి తీసుకుపోవడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని అంతకుమిం చిన ఉత్సాహంతో దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలని అందు కోసం విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం రిటైర్డ్ వైద్యులు అమృత రావు రిటైర్డ్ ప్రొఫెసర్ రమా తోపాటు డాక్టర్ శ్రీ వెన్నెల రావు భారతీయ జనతా పార్టీలో చేరటం జరిగింది. వారిని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య గుప్తా, పటేల్ విజయ్ కుమార్, మాధవి, సీనియర్ నాయకులు ఘనపూర్ వెంకటయ, పృట శంకర్, జిల్లా సేవాపక్ష కో–కన్వీనర్ విజయ్ కుమార్, సాయి చరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేకల యాదయ్య, గదికే శివరాజ్, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, ఎర్రుల్ల లక్ష్మయ్య, రఘుపతి సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేందర్, మోహన్ రెడ్డి, సినియర్ కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు సేవపక్ష కన్వీనర్లు కోకన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై అఖిలపక్ష సమావేశం

## - విలేకరులకు సమాచారం లేకుండా సమావేశం నిర్వహించిన మండల అధికారులు,



**ధారూర్ సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి)** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఓటర్ల జాబితా పై అఖిలపక్ష సమావేశం మండల అభివృద్ధి అధికారి నర్సింలు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నర్సింలు మాట్లాడుతూ...మండలంలో మొత్తం ఓటర్లు 36.261.మంది ఉన్నారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు కార్యదర్శులు తో యం.పి.టి.సి,జడ్పిటిసి ల ఎన్నికల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ ల ప్రచురణకు సంబంధించి మండల స్థాయి సమావేశము ఉదయం 11:30 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయం లో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో ఓటర్ జాబితాలు మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా తేదీ 06.08.2025 రోజున మండల కార్యాలయం నందు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల యందు ప్రదర్శించడం జరిగిందని వాటిపై ఏమైనా అభ్య%శీ%తరాలు ఉంటే తెలియజేయమని కోరడం జరిగినది. వ ుండలంలో మొత్తం12ఎంపిటిసి ఓటర్ జాబితా మరియు 69 పోలింగ్ స్టేషన్ల జాబితా పరిశీలించడం జరిగింది. ఈ విషయం లో ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలియజేస్తూ ఆయా పార్టీల అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ షాజిదా బేగం, మండల ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్,బిజెపి మండల అధ్యక్షులు రాజు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబా ఖాన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హఫిజ్,ఎంఐఎం,నాయకులు మొయిజ్ ఖురేషి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,సిపిఎం పార్టీ నాయకులు హాజరు కాలేదు. మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి ఈ కార్యక్రమంలో విలేకరులకు అనుమతి లేదు. కేవలం వివిధ పార్టీల అధ్యక్షులు మాత్రమే పాల్గొనాలని సూచించడం విడ్డూరం,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న విలేకరులకు సమాచారం ఇవ్వకుండా ఓటర్ల జాబితా పై అఖిల పక్ష సమావేశం నిర్వహించిన మండల అధికారులు. పత్రికలో ప్రచురించాలని చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా బాలురు ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, చేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలకు పోలింగ్ స్టేషన్ మార్చాలని గ్రామ ప్రజలు,కార్యకర్తల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబా ఖాన్ మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం సమర్పించారు.

# యూరియా కోసం రోడ్ ఎక్కిన రైతులు

**యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో ఉన్న రైతు ఆగ్రో సేవ కేంద్రం వద్ద ఆందోళన ఉద్రికత ఉద్రిక్తపరిస్థితి నెలకొంది 220 బస్తాల యూరియా రావడంతో రైతులు ఉదయం 9గంటల నుండి ఫర్టిలైజర్ షాప్ ముందు రైతులు పడి కాపులు కాశారు ఇప్పుడు ఇస్తాం ఇంకొద్దిసేపు తర్వాత ఇస్తామని చెప్పి రాత్రి 7:00 అయినప్పటికీ ఇవ్వకపోవడంతో రైతులంతా ఆగ్రహానికి గురై ఫర్టిలైజర్ షాప్ లో చొరబడి మాకు యూరియా ఇస్తరా ఇవ్వరా అంటూ యాజమాన్లను ప్రశ్నించారు వారు కూడా రైతులకు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆగ్రహం కి గురైన రైతులు చిన్నచిన్న వస్తువులను ధ్వంసం చేశారు దీంతో పరిస్థితి చేజారి పోవడంతో యాలల ఎస్సై విట్టల్ అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులను చెదరగొట్టా రు అంతేకాకుండా తాండూరు మహబూబ్నగర్ వెళ్లే రోడ్డుపైకి రైతులు వెళ్లి రాస్తారోకో చేయడానికి ప్రయత్నించడంతో పోలీసులు రైతులను అదుపు చేశారు రైతులు ఉదయం నుంచి ఉపవాసంతో ఉన్నప్పటికీ కనీసం ఒక్క బస్తా యూరియా దొరుకుతుందేమోనని వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది ఈ సందర్భంగా పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ యూరియాని సరైన సమయానికి అందించకపోతే వేసిన పంటలు పూర్తిగా దెబ్బతింటాయని పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు మహిళలు సైతం రాత్రి అయినప్పటికీ ఫర్టిలైజర్ షాప్ ముందే పడిగా సినా పరిస్థితి నెలకొంది ఇదేం పరిస్థితి బాబోయ్ నేను బతికేది ఎలా అంటూ పలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతే రాజు అంటున్న ప్రభుత్వాలు రైతులకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చడంలో విఫలమైందని కొంతమంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రైతులకు కావాల్సిన యూరియాను అందించాలని కోరుతున్నారు వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ యూరియా విషయంలో సరఫరా చేయడంలో రైతులను ఆదుకునే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని పలు రైతులు అన్నారు



## విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దడం కోసం ..

# అధ్యయనం జరుగుతుంది

**- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**







**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):** విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వికారాబాద్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ , డైట్ కళాశాలలను కమిషన్ సభ్యులు పిఎల్. విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్, జ్యోత్స్నా శివారెడ్డి లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సద ుపాయాలు, బోధన సిబ్బంది, విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు.ఈ సందర్భం గా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలలోని మౌలిక వసతులు, చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజ ేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు జిల్లా కమిషన్ సభ్యులతో కలిసి వచ్చామన్నారు. అధ్యాపకుల, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వా నికి నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని అధ్యాపకుల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) విద్యార్థులు తమకు ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందుబా ు లేవని, వసతి గృహ సదుపాయాలు కల్పించాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చా రు. దీనిపై కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ పాఠ్యపుస్తకాల సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. డైట్ ఆవరణలో ఉన్న వసతి గృహంలో అన్ని మరమ్మత్తు పనులు చేపట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వహించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, ప్రిన్సిపాల్ లు గీతా లక్ష్మీ పట్నాయక్, రామాచారి లు పాల్గొన్నారు.

# ఘనంగా మాణిక్ రావు వర్ధంతి వేడుకలు

**-విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అభిమానులు**
**-మాణిక్ రావు సేవలు మరువలేనివి**
**-రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్**





**తాండూర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :-** మాజీమంత్రి యం మాణిక్ రావ్ 9వ వర్ధంతి వేడుకలు తాంద్ర పట్టణంలోని యంపీటీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. చించోల్లి రోడ్డు మార్గంలోని మణిక్ రావ్ విగ్రహానికి పూలమరలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీటీ ఫంక్షనల్ నందు ఏర్పాటు చేసినా సభలో మాణిక్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలను అక్కున చేర్చుకుని ఏ ఒక్క పేద కుటుంబం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ప్రాణం ఉన్నంతవరకు సేవ చేశారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఎంతో మంది యువతకు రాజకీయ గురువుగా మాణిక్ రావు కృషి చేశారని చెప్పారు. తాండూర్ నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమ అభిమానాలు వెలకట్టలేని అని చెప్పారు. తాండూరు పట్టణంలో అత్యంత విలువ కలిగిన భూమిని విద్యా వికాస్ ట్రస్ట్ కు కేటాయించిన నాయకుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, జనార్దన్ రెడ్డి ఉత్తమ్ చంద్, దార సింగ్, అలీం, నాగప్ప, సర్దార్ ఖాన్, జగదీష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరున్నారు.

## రాజకీయ లబ్ధి కోసం చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూడడం సరికాదు

**యాలాల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి**యాలాల్ మండలం చెన్నారం గ్రామంలో గత మూడు రోజుల కిందట తాగునీటి సమస్య నెలకొందని గల్లి ప్రజలు పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి మరియు అధికార పార్టీ నాయకులు సమస్యలను వెంటనే పరిష్కారం చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తాండూరు బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినా మా సొంత డబ్బులతో ప్రజలకు తాగునీటిని అందించాలని ఎటువంటి సమస్య లేకుండా ఉండేందుకు సుమారుగా 80 వేల వరకు రూపాయలు ఖర్చు చేసి రెండు బోర్లను ప్రెస్సింగ్ ను చేయించడం సాటర్లను కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు చిన్న సమస్యలను కూడా రాజకీయ లబ్ధి కోసం భూతద్దంలో పెట్టి చూడడం సరికాదని చెన్నారం ( సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ మీడియా సమావేశంలో చెన్నారం మాజీ సర్పంచ్ సాయిలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఏ భీమయ్య గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

# 10 న ముదిరాజ్ భవన నిర్మాణ శంఖుస్థాపన

**దోమ సెప్టెంబర్ 08 ( ప్రజా జ్యోతి ) :** ముదిరాజ్ భవన నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి రంగాపూర్ దగ్గర 1 ఎకరం స్థలాన్ని ఇవ్వడం జరిగినందున ఈ స్థలంలో భవన నిర్మాణానికి ఈ నెల 10 న ఉదయం 10 : 30 గంటలకు శంఖుస్థాపన చేయబోతున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు వాకాటి శ్రీహరి ముదిరాజ్,స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఆర్ విచ్చేస్తున్నారు.అదేవిధంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,నీలం మధు ముదిరాజ్, బాబన్న ముదిరాజ్,జగన్మోహన్ ముదిరాజ్,కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బండ ప్రకాష్ ముదిరాజ్,చొప్పరి శంకర్ ముదిరాజ్ లు ఇట్టి సభకు హాజరు కాబోతున్నారు.కావున ముదిరాజ్ సోదరి సోదరులు పెద్దలు మరియు మత్స్య కార సొసైటీ ల నాయకులు హాజరు కావాలని,విద్య,ఉద్యోగం రాజకీయంగా ఢిల్లీ నుండి గల్లీ వరకు మనమెంతో మనకంత నినాదం వినిపించాలని కోరుచుు న్నామని పరిగి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు టి రామసా ్వమి ముదిరాజ్ మరియు పరిగి ముదిరాజ్ సమన్వయ సంగం తెలియజేశారు.

# ఇచ్చిన మాట నెరవేర్చాలి :

**ఎస్ఎం. గౌసన్, మైనారిటీ నాయకులు, కొడంగల్**



**కోడంగల్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్ :**2009లో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణలో భాగంగా కొడంగల్ పట్టణంలోని మక్కా మసీదు ముందు ఉన్న దుకాణాలను రేవంత్ రెడ్డి హామీ మేరకు తొలగించడం జరిగింది. దుకాణ సముదాయలకు సంబంధించిన పరిహారాన్ని అందిస్తామని, దుకాణా సముదాయం పూర్తయ్యే వరకు ఇమామ్, మౌజన్ లకు వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఒక నెల మాత్రమే వేతనం అందించారు. దుకాణా సముదాయానికి సంబంధించిన పరిహారం అందించకపోయినా తిరిగి మక్కా మస్జీద్ ముందు దుకాణ సముదాయాలను నిర్మించుకున్నాం. ప్రస్తుతం రోడ్డు విస్తరణలో దుకాణాలను తొలగించాల్సి ఉంటుందని అధికారులు చెబుతుండడంతో పరిహారం అందించేందుకు ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలి.

# గిరిజన సంక్షేమ గురుకుల లను పట్టించుకోని ప్రభుత్వం..

**-గోవింద్ నాయక్**
**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి**



**పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** పరిగి తుంకలగడ్డలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో గత మూడు నెలలుగా మ్యాథమేటిక్స్, కేమిస్ట్రీ ఫ్యాకల్టీ లేక విద్యార్థులకు తరగతులు జరగడమ లేదని విద్యార్థుల తల్లి తండ్రులు మోర పెట్టుకుంటున్నారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్యాకల్టీ ఉంటేనే తమ పిల్లలు ఉత్తిర్ణత సాధిస్తారని లేనిచో తమ పిల్లల భవిష్యతు నాశనం అవుతుంది అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. మూడు నెలల నుండి విద్యార్థులు ఫ్యాకల్టీ కోసం రోడ్డుకేక్కి నిరసన ధర్నా చేసిన విషయం ఈ జిల్లా లోని సంబం ధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కు కూడా తెలిసిన విషయమే కావున తక్షణమే గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఫ్యాకల్టీ ని భర్తీ చేసి విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలని అన్నారు. లేని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయంను లంబాడి హక్కుల పోరట సమితి ఆధ్వర్యంలో ముట్టడి చేస్తాం అని అన్నారు